క్లుప్తంగా

కిట్స్ అధ్యాపకుడికి డాక్టరేట్



హసన్‌పర్తి: కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల సివిల్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎస్.శ్రీకాంత్ డాక్టరేట్ అందుకున్నారు. జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ ఈ అవార్డును ప్రదానం చేసింది. 'ప్రాసెస్డ్ రీసైకిల్ టూ వే సెల్ఫ్ కాంపాక్టింగ్ కాంక్రీట్ స్లాబ్' అనే అంశంపై ప్రొఫెసర్ వి.శేషగిరిరావు, డాక్టర్ దక్షిణామూర్తిల పర్యవేక్షణలో పరిశోధక సిద్ధాంత గ్రంథాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌ను కిట్స్ కళాశాల సెక్రటరీ కెప్టెన్ లక్ష్మీకాంతరావు, కోశాధికారి నారాయణరెడ్డి, సివిల్ విభాగాధిపతి ఎం.శ్రీకాంత్ ప్రిన్సిపాల్ డాక్టర్ అశోక్‌రెడ్డి అభినందించారు.

ఆలయంలో చండీహోమం

కాశిబుగ్గ: వరంగల్ కాశిబుగ్గలోని చారిత్రక కాశీ విశ్వేశ్వరాలయంలో బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. యాగశాలలో తొమ్మిది జంటలతో ఆలయ అర్చకులు చండీహోమం వైభవంగా నిర్వహించారు. హోమంలో మాజీ కార్పొరేటర్ బయ్యా స్వామి, కొమురయ్య, వైకుంఠం, రాజు, ఉమాశంకర్, సతీష్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

హసన్‌పర్తి: హసన్‌పర్తి మండలం ముచ్చర్లకు చెందిన కూనమళ్ల రాణికి సీఎంఆర్‌ఎఫ్ చెక్కును బుధవారం అందించారు. ఇటీవల అనారోగ్యానికి గురైన రాణి.. ఆర్థిక సహాయానికి సీఎంఆర్‌ఎఫ్‌కు దరఖాస్తు చేసుకుంది. ఈమేరకు ఆమెకు రూ.లక్ష మంజూరు కాగా, బీఆర్‌ఎస్ నాయకులు ఆమె ఇంటికి వెళ్లి చెక్కు అందించారు. కార్యక్రమంలో నాయకులు వెంకటేశ్వర్‌రెడ్డి, సూర ప్రమోద్, శ్రీధర్, రాజేష్, పాల్ తదితరులు పాల్గొన్నారు.

ఆహ్వాన పత్రికల ఆవిష్కరణ



కాజీపేట: కాజీపేట 63వ డివిజన్ జూబ్లీ మార్కెట్ ఆవరణలోని అభయాంజనేయస్వామి దేవాలయంలో శ్రీరామనవమి నవరాత్రోత్సవ ఆహ్వాన పత్రికలను ఆలయ పాలకమండలి సభ్యులు బుధవారం ఆవిష్కరించారు. ఉగాది నుంచి శ్రీరామనవమి వరకు జరగనున్న ఉత్సవాలను విజయవంతం చేయాలని భక్తులను పాలకమండలి సభ్యులు కోరారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు జాగర్లపూడి శ్రీనివాస్ శర్మ, అనగం యాదగిరి, బెదరకోట రంజిత్‌కుమార్, వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు.

సైన్స్ ఎగ్జిబిషన్ ప్రారంభం

కాజీపేట: కాజీపేట పట్టణంలోని విష్ణుపురి వెస్లీ పబ్లిక్ స్కూల్‌లో స్టూడెంట్ సైన్స్ ఎగ్జిబిషన్‌ను కార్పొరేటర్ జక్కుల రవిందర్ యాదవ్ బుధవారం ప్రారంభించారు. పాఠశాల ప్రిన్సిపాల్ రామచంద్రమూర్తి ఆధ్వర్యంలో సైన్స్ ఎగ్జిబిషన్‌ను విద్యార్థులు ప్రదర్శించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ విజయశ్రీరజాలి, మాజీ కార్పొరేటర్ బస్కె శ్రీలేఖకృష్ణ, ఉపాధ్యాయులు తదతరులు పాల్గొన్నారు.

పాత్‌ఫైండర్‌లో ఆన్‌లైన్ వర్క్‌షాప్

కరీమాబాద్: వరంగల్ పాత్‌ఫైండర్ ఫార్మసీ కళాశాలలో నాగ్‌పూర్‌కు చెందిన 'రాజీవ్ గాంధీ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంటలెక్చువల్ ప్రాపర్టీ మేనేజ్‌మెంట్ (ఆర్‌జీఎన్‌ఐఐపీఎం)' ఆధ్వర్యంలో 'ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ (ఐపీఆర్), పేటెంట్స్ డిజైన్ ఫైలింగ్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ భరత్ సూర్యవంశీ మాట్లాడుతూ పేటెంట్స్, ట్రేడ్‌మార్క్ గురించి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ మహమ్మద్ ఆసిఫ్ హుస్సేన్, కన్వీనర్ డాక్టర్ పూర్ణచందర్, కోఆర్డినేటర్ కార్తీక్, వెంకటేశ్వర్, సతీష్, ముకుందరెడ్డి, నిశాంత్‌రావు, హేమలత పాల్గొన్నారు.

బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలి



కాశిబుగ్గ: బీజేపీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను కళాకారులు ప్రజల్లోకి తీసుకెళ్లి ఎండగట్టాలని ప్రజా నాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కట్టా నర్సింహ పిలుపునిచ్చారు. ఏసీరెడ్డినగర్‌లోని రఘునాథ భవన్‌లో ప్రజా నాట్యమండలి రాష్ట్ర స్థాయి శిక్షణ శిబిరాన్ని అయన ప్రారంభించి మాట్లాడారు. మార్చి 17న సీపీఎం జన చైతన్య యాత్ర ప్రారంభమవుతుందని తెలిపారు. కార్యక్రమంలో పీఎన్‌ఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జె.వినోద్‌కుమార్, రంగయ్య, నలిగంటి రత్నమాల, దుర్గయ్య, అనిల్, లావణ్య పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరం సందర్శన

గీసుకొండ: 16వ డివిజన్ ధర్మారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు పరీక్షల శిబిరాన్ని డీఎంహెచ్‌ఓ డాక్టర్ కె.వెంకటరమణ బుధవారం సందర్శించారు. డిప్యూటీ డీఎంహెచ్‌ఓ గోపాల్‌రావు, క్యాంపు వైద్యాధికారి శార్విన్, సీహెచ్‌ఓ మధుసూదన్ రెడ్డి, ఆప్తాల్మిక్ అసిస్టెంట్ గణేశ్, శ్రీలత, ఏఎన్ఎంలు రోజా, కవిత, ఆశలు పాల్గొన్నారు.

టీఎస్‌పీఎస్సీని ప్రక్షాళన చేయాలి



హన్మకొండ: మాట్లాడుతున్న వలీఉల్లా ఖాద్రీ



హనుమకొండలోని పోలీస్ కమిషనరేట్ జంక్షన్‌లో ధర్నా చేస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు



హన్మకొండ చౌరస్తా: టీఎస్‌పీఎస్సీ చైర్మన్ దిష్టి బొమ్మను దహనం చేస్తున్న పీడీఎస్‌యూ బాధ్యులు



నయీంనగర్: ధర్నా చేస్తున్న ఏబీఎస్‌ఎఫ్ నాయకులు

హన్మకొండ: నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్న తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ప్రక్షాళన చేయాలని, టీఎస్పీఎస్సీ వెబ్‌సైట్ హ్యాకింగ్, లీకేజీపై విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ వలీఉల్లా ఖాద్రీ డిమాండ్ చేశారు. టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీపై విచారణ జరిపించాలని కోరుతూ ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో హనుమకొండలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద బుధవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా వలీఉల్లా ఖాద్రీ మాట్లాడుతూ అర్హత పరీక్ష పేపర్ లీక్ కావడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. వెబ్‌సైట్ హ్యాక్ కావడంపై అనేక సందేహాలున్నాయని, టీఎస్పీఎస్సీ అధికారుల ప్రమేయం లేకుండా ప్రశ్నపత్రాలు లీకయ్యే అవకాశం లేదన్నారు. టీఎస్‌పీఎస్సీ ఇప్పటికే ఉద్యోగ పరీక్షల నిర్వహణలో విఫలమైందని ధ్వజమెత్తారు. ఈ క్రమంలో నిరుద్యోగుల్లో విశ్వాసం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని గుర్తుచేశారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ ప్రశాంత్ యాదవ్, కోకన్వీనర్ కుమార్, వివేక్, మనోహర్, అజయ్, రామ్‌చరణ్ పాల్గొన్నారు.

సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

విద్యారణ్యపురి: తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ జనార్దన్‌రెడ్డిని పదవి నుంచి తొలగించాలని, పేపర్ లీకేజీల వ్యవహారంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్‌ఎఫ్‌ఐ) నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హనుమకొండలోని పెట్రోల్‌పంపు - పోలీస్ కమిషనరేట్ జంక్షన్‌లో బుధవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ హనుమకొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సుల్తానా, మంద శ్రీకాంత్ మాట్లాడుతూ టీఎస్‌పీఎస్సీ తప్పిదం వలన నిరుద్యోగుల జీవితాలు అయోమయంలో పడ్డాయని వాపోయారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ బాధ్యులు సాయిరాజ్, కుమార్, సందీప్, వినయ్, నవీన్, ఆకాష్, శివ తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువత జీవితాలతో చెలగాటం

కేయూ క్యాంపస్: పేపర్ లీకేజీతో నిరుద్యోగులతో జీవితాలతో టీఎస్‌పీఎస్సీ చెలగాటమాడుతోందని తెలంగాణ ఉద్యమకారుల వేదిక ఉమ్మడి జిల్లా కన్వీనర్ ప్రొఫెసర్ వెంకటనారాయణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉద్యోగ నోటిఫికేషన్ల జాప్యంతో ఇప్పటికే ఎంతో మంది నిరుద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని పేర్కొన్నారు. లక్షలాది మంది నిరుద్యోగులు రూ.వేలకువేలు ఖర్చుపెట్టి కోచింగ్‌లు తీసుకొని పరీక్షలు రాయగా, పేపర్ లీకేజీ వ్యవహారంతో వారి ఆశలపై నీళ్లుచల్లినట్లయిందని తెలిపారు.

టీఎస్‌పీఎస్సీ చైర్మన్ దిష్టిబొమ్మ దహనం

హన్మకొండ చౌరస్తా: ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) ఆధ్వర్యంలో హనుమకొండ అశోకా జంక్షన్‌లో టీఎస్‌పీఎస్సీ చైర్మన్ దిష్టి బొమ్మను బుధవారం దహనం చేశారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ రాష్ట్ర కోశాధికారి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ నిరుద్యోగుల భవిష్యత్‌తో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చెలగాటమాడుతోందని వాపోయారు. తక్షణమే టీఎస్‌పీఎస్సీ చైర్మన్‌ను తప్పించి, సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని సూచించారు. లీకేజీలకు సంబంధమున్న వారందరిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రంజిత్, శివకుమార్, ముషారఫ్, అర్జున్, మహేష్, వంశీ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

పేపర్ లీక్ చేసిన వారిపై చర్య తీసుకోవాలి

నయీంనగర్: పేపర్ లీక్ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకొని నిరుద్యోగులకు న్యాయం చేయాలని ఏబీఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మంద నరేష్ డిమాండ్ చేశారు. గ్రూప్ -1 పేపర్ లీకేజీని నిరసిస్తూ నయీంనగర్‌లో ఏబీఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ పేపర్ లీక్ చేసి కొందరికి మాత్రమే ఉద్యోగాలు వచ్చేలా చేయడం సిగ్గుచేటని విమర్శించారు. కార్యక్రమంలో కళ్యాణ్, అశోక్, మధు, శ్రీకాంత్, అనిల్, వెంకటేష్, నవ్య, సుమలత, కీర్తన, సంగీత పాల్గొన్నారు.

లీకేజీ బాధ్యులను కఠినంగా శిక్షించాలి

రామన్నపేట: టీఎస్‌పీఎస్సీ ప్రశ్నాపత్రం లీక్ చేసిన బాధ్యులను కఠినంగా శిక్షించాలని విద్యార్థులు, విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. వరంగల్ ప్రాంతీయ గ్రంథాలయం ఎదుట బుధవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా ఉద్యోగ నియామకాల కోసం ఎదురుచూస్తూ రోజూ గంటల తరబడి నిరుద్యోగులు పుస్తకాలతో కుస్తీ పడుతున్నారని తెలిపారు. టీఎస్‌పీఎస్సీ జవాబుదారీతనం లేకుండా పరీక్షలు నిర్వహించడం దారుణమన్నారు.

ఉద్యమకారుల సభను విజయవంతం చేయాలి



వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న వెంకటనారాయణ, విద్యార్థి సంఘాల బాధ్యులు

కేయూ క్యాంపస్: కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం.. ప్రజాస్వామిక పాలన చేయడం లేదని కాకతీయ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ వెంకటనారాయణ విమర్శించారు. అరాచక పాలన కొనసాగిస్తూ యూనివర్సిటీలను నిర్వీర్యం చేస్తోందని వాపోయారు. కాకతీయ యూనివర్సిటీ గేట్ వద్ద ఈనెల 25న నిర్వహించనున్న విద్యార్థి ఉద్యమకారుల సంఘర్షణ సభ వాల్‌పోస్టర్లను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర సాధనకు ఉద్యమ కేంద్రాలుగా ఉన్న యూనివర్సిటీలను ప్రభుత్వం పట్టించుకోవటం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. కేయూ సీడీసీ డీన్ ప్రొఫెసర్ రాంచంద్రం మాట్లాడుతూ యూనివర్సిటీలకు అవసరమైన బడ్జెట్‌ను కేటాయించాలని డిమాండ్ చేశారు. కేయూ విద్యార్థి జేఏసీ చైర్మన్ ఇట్టబోయిన తిరుపతియాదవ్, పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్ ఖన్నా, గిరిజన శక్తి స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ గుగులోతు రాజునాయక్, టీజీవీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడ రంజిత్‌కుమార్, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నర్సింహరావు, కేయూ ఎంఎస్‌ఎఫ్ ఇన్‌చార్జ్ వడ్డెపెల్లి మధు, ఏబీఎస్‌ఎఫ్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు మంద నరేష్, పలు సంఘాల బాధ్యులు డాక్టర్ చల్లా శ్రీనివాస్, డాక్టర్ ఉమాశంకర్, డాక్టర్ చిర్ర రాజు, డాక్టర్ మల్లేశం, నాగరాజు, రాకేష్ కృష్ణన్, ప్రశాంత్, శ్రీకాంత్, మనోహర్, పవన్ కల్యాణ్, కాశీనాథ్, గోపి పాల్గొన్నారు.

అల్టీ గ్రీన్ రిటైల్ ఎక్స్‌పీరియన్స్ షోరూం ప్రారంభం



షోరూంను ప్రారంభిస్తున్న కుడా చైర్మన్, కార్పొరేటర్

రామన్నపేట: దేశంలో సుప్రసిద్ధ వాణిజ్య విద్యుత్ వాహన తయారీదారు అల్టీగ్రీన్ (ఎలక్ట్రిక్ త్రీ వీలర్ ఆటో) తన బ్రాండ్ నూతన రిటైల్ ఎక్స్‌పీరియన్స్ కేంద్రాన్ని వరంగల్‌లో బుధవారం ప్రారంభించింది. ముంబై, చెన్నై హైదరాబాద్, బెంగుళూరు లాంటి నగరాల్లో విజయవంతంగా నడుస్తున్న కంపెనీ షోరూం 24వ డీలర్‌షిప్‌గా వరంగల్‌లోకి అందుబాటులోకి తెచ్చినట్లు కంపెనీ ప్రతినిధులు తెలిపారు. కాగా, ఈ షోరూంను కుడా చైర్మన్ సుందర్‌రాజు యాదవ్, కార్పొరేటర్ దాస్యం అభినవ్ భాస్కర్ ప్రారంభించారు.

శ్మశాన వాటికల అభివృద్ధికి కృషి

ఖిలా వరంగల్: మోడల్ శ్మశాన వాటికల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు కార్పొరేటర్ గద్దె బాబు తెలిపారు. 17వ డివిజన్‌లోని స్తంభంపెల్లి, వసంతాపురం గ్రామాల్లో రూ.కోటి వ్యయంతో నిర్మిస్తున్న మోడల్ శ్మశాన వాటిక పనులను ఆయన పరిశీలించారు.

ఫాదర్ కొలంబో.. పేదల మానవ దైవం



జయంతిలో పాల్గొన్న కొలంబో ఆఫీస్ సిబ్బంది

కాజీపేట రూరల్: ఇటలీ దేశం నుంచి ఇండియాకు వచ్చి వరంగల్ జిల్లాలోని పేదల పాలిట దైవంగా నిలిచి సేవలందించిన మానవ దైవం ఫాదర్ కొలంబో అని ఫాదర్ కొలంబో ఆఫీస్ సిబ్బంది, సూపర్‌వైజర్లు కొనియాడారు. కాజీపేట ఫాతిమానగర్‌లో విశ్వకర్ణ సంఘం, ఫాతిమా చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయం ప్రాంగణంలో ఫాదర్ అగస్తొ కొలంబో జయంతి వేడుకలను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొలంబో చిత్రపటానికి సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా టీడీపీ స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ నాయకుడు, సంస్థ సూపర్‌వైజర్ బైరపాక ప్రభాకర్ మాట్లాడుతూ జిల్లాలో ఫాదర్ కొలంబో కరుణాపురం గ్రామం నిర్మించి విద్యాలయాలు, అనాథాశ్రమాలు, ఫాతిమానగర్‌లో ఎఫ్‌సీటీ, వీకేఎస్, లోడి కార్యాలయాలు, పలు చోట్ల ఎల్‌కేజీ నుంచి ఇంజనీరింగ్ కళాశాలలు నిర్మించారని గుర్తుచేశారు. ఎస్.మల్లేషం, కనకస్వామి, ఎం.రాజు, జి.రమేష్, కె.శ్రీనివాస్, పి.రాజేష్, వై.భాస్కర్‌రెడ్డి, సత్యప్రకాష్, పి.యుగేందర్, ఇ.సర్పిన, టి.జ్యోతి, వై.సుగుణ, వెంకటమ్మ, చంద్రకళ, తేరేజా పాల్గొన్నారు.

ఏఐకేఎఫ్ సమావేశాలను విజయవంతం చేయాలి

వరంగల్: ఈనెల 18నుంచి 20వరకు పంజాబ్‌లోని లుధియానా (దోరా) నగరంలో జరగనున్న అఖిల భారత కిసాన్ ఫెడరేషన్ (ఏఐకేఎఫ్) జాతీయ సమావేశాలను విజయవంతం చేయాలని జాతీయ కార్యదర్శి మోర్తాల చందర్‌రావు పిలుపునిచ్చారు. వరంగల్ అబ్బనికుంటలోని తెలంగాణ రైతు భవనంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతు వ్యతిరేక సాగు చట్టాలను దొడ్డిదారిలో తిరిగి ప్రవేశపెట్టేందుకు యత్నిస్తున్న కేంద్ర ప్రభుత్వ తీరును ఏఐకేఎఫ్, తెలంగాణ రైతు సంఘం తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. పంటలకు మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని సూచించారు. సమావేశంలో తెలంగాణ రైతు సంఘం ఉపాధ్యక్షుడు బాషిపాక రమేష్, కార్యదర్శి గోనె కుమారస్వామి, కోశాధికారి కూస సంపత్ కుమార్, నాయకు నర్సయ్య పాల్గొన్నారు.

బహుజన రాజ్యాధికార స్వాప్నికుడు కాన్షీరాం



కేయూలోని లైబ్రరీ ఆవరణలో కాన్షీరాంకు నివాళులర్పిస్తున్న విద్యార్థి సంఘాల బాధ్యులు



యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో కాన్షీరాంకు నివాళులర్పిస్తున్న నాయకులు

కేయూ క్యాంపస్: బహుజనుల రాజ్యాధికార స్వాప్నికుడు కాన్షీరాం అని కాకతీయ యూనివర్సిటీ లైబ్రరీ ఇన్‌చార్జ్ డాక్టర్ ఎస్.సుజాత సూచించారు. కేయూలోని లైబ్రరీ ఆవరణలో బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ (బీఎస్‌ఎఫ్) ఆధ్వర్యంలో కాన్షీరాం జయంతి వేడుకలను బుధవారం నిర్వహించారు. యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో కాన్షీరాం జయంతి వేడుకలను నిర్వహించారు. బహుజన సమాజ్ పార్టీ పశ్చిమ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కన్నం సునీల్ ముఖ్యఅతిథిగా పాల్గొని కాన్షీరాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. డాక్టర్ చిర్ర రాజు, డాక్టర్ తిరునహరి శేషు, బీఎస్పీ బాధ్యులు కిషోర్, ధన్‌రాజ్, నాగరాజు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న బీఎస్పీ నాయకులు

హసన్‌పర్తి: బీఎస్పీ వ్యవస్థాపకుడు కాన్షీరాం జయతి వేడుకలను హసన్‌పర్తి మండలం పెంబర్తిలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాన్షీరాం చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. వేణుగోపాల్, రఘు, నాగరాజు, అభిషేక్, ప్రసన్నకుమార్ పాల్గొన్నారు.

కలెక్టర్ ప్రావీణ్యకు అభినందనల వెల్లువ

బల్దియా కమిషనర్‌గా పనిచేస్తూ వరంగల్ జిల్లా కలెక్టర్‌గా పదోన్నతి పొంది బాధ్యతలు చేపట్టిన ప్రావీణ్యను పలువురు అభినందించారు. కలెక్టరేట్‌లో ఆమెను బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

– సాక్షి నెట్‌వర్క్



ప్రావీణ్యకు మొక్క అందిస్తున్న యాదవరెడ్డి



ప్రావీణ్యకు మొక్క అందజేస్తున్న ఆర్డీఓ అఫ్రిన్ సిద్ధిఖీ



వరంగల్ రూరల్: కలెక్టర్ ప్రావీణ్యకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న టీఎన్జీవోస్ నాయకులు



వరంగల్ రూరల్: కలెక్టర్ ప్రావీణ్యకు అభినందనలు తెలుపుతున్న టీజీఓ నాయకులు

ప్రపంచంపై అవగాహన అవసరం



వర్చువల్ ప్రోగ్రాంలో మాట్లాడుతున్న విద్యార్థులు

కరీమాబాద్: ప్రస్తుత పోటీ పరిస్థితుల్లో విద్యార్థులకు ప్రపంచంలోని అన్ని రంగాలు, వ్యవస్థలపై అవగాహన అవసరమని చైతన్య డీమ్డ్ టు బీ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ జి.దామోదర్ అన్నారు. వరంగల్ తాళ్ల పద్మావతి పాఠశాలలో ఇంటర్నేషనల్ కల్చరల్ ఎక్స్చేంజ్ అనే కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వర్చువల్ వేదికపై పాఠశాలకు చెందిన విద్యార్థులు అర్విన్, శ్రీదీప్, అలీజా ఫలక్‌లు.. భారత దేశానికి చెందిన ప్రసిద్ధ వంటకాల గురించి ప్రజెంటేషన్ ఇవ్వగా శ్రీహిని, అరీబా, నీతు.. దేశంలో జరుపుకునే వివిధ రకాల పండుగల విశేషాలను వివరించారు. కీర్తన, హన్విత్ మోక్షిత్.. దేశంలోని చారిత్రక కట్టడాల గురించి పేర్కొన్నారు. ఈక్రమంలోనే సువిద్, ఫుర్ఖాన్, రుత్విన్‌లు వివిధ సంప్రదాయ వస్త్ర వేషధారణ గురించి తెలిపారు. కార్యక్రమంలో తాళ్ల పద్మావతి విద్యాసంస్థల చైర్మన్ తాళ్ల మల్లేశం, డైరెక్టర్ డాక్టర్ వరుణ్, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె.వెంకటేశ్వర్‌రావు, సర్ణు, శ్రీదేవి, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపై పారుతున్న మురుగునీరు

- అవస్థలు పడుతున్న గిర్మాజీపేట వాసులు
- పట్టించుకోని అధికారులు



మురుగునీటిలోనే రాకపోకలు సాగిస్తున్న వాహనదారులు, పాదచారులు

కాశిబుగ్గ: వరంగల్ 27వ డివిజన్ గిర్మాజీపేటలో డ్రెయినేజీలోని మురుగునీరు రోడ్డుపై ప్రవహిస్తోంది. దాంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. డివిజన్‌లోని లక్ష్మీపురం బొడ్రాయి నుంచి సీకేఎం ఆస్పత్రి వెళ్లే రోడ్డులో ఉదయం సమయంలో డ్రెయినేజీ నిండి రోడ్డుపై మురుగునీరు వరదలా ప్రవహిస్తోంది. దాంతో ఆ దారిలో వెళ్లే పాదచారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మురుగుకాల్వను పారిశుద్ధ్య కార్మికులు రోజూ శుభ్రం చేయకపోవడంతో చెత్తాచెదారం పేరుకుపోయి మురుగునీరు ముందుకు సాగడం లేదు. ఈక్రమంలో దుర్వాసనను భరించలేక పోతున్నామని స్థానికులు వాపోతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి డ్రెయినేజీలను శుభ్రం చేసి మురుగునీరు సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.



నేర రహిత సమాజానికి కృషి చేద్దాం



మాట్లాడుతున్న డీసీపీ బారీ

కాజీపేట రూరల్: నేర రహిత సమాజం కోసం ప్రతీఒక్కరు కలిసికట్టుగా కృషి చేయాలని సెంట్రల్ జోన్ డీసీపీ ఎం.ఎ.బారీ సూచించారు. కాజీపేట సెయింట్ గ్యాబ్రియెల్ స్కూల్ సెమినార్ హాల్‌లో దాతల సహకారంతో కమ్యూనిటీ, నేను సైతం సంయుక్తంగా చేపట్టిన కార్యక్రమంలో డీసీపీ పాల్గొని సుమారు 50కు పైగా సీసీ కెమెరాలను బుధవారం ప్రారంభించి మాట్లాడారు. ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని, ఎక్కువ మంది సంచరించే చోట సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని పేర్కొన్నారు. కాజీపేట సీఐ గట్ల మహేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కార్పొరేటర్లు ఎలకంటి రాములు, సంకు నర్సింగరావు, మానస, కాజీపేట ఏసీపీ శ్రీనివాస్, ఫాదర్లు సెల్వారెడ్డి, జోసెఫ్, ఆంటోని, ఎస్సైలు రవికుమార్, ప్రమోద్‌కుమార్, వెంకటేశ్వర్లు, శ్వేత, బీఆర్‌ఎస్ నాయకులు, వ్యాపారస్తులు పాల్గొన్నారు.

వినియోగదారుల హక్కులపై అవగాహన కలిగి ఉండాలి



సదస్సుకు హాజరైన అధ్యాపకులు, విద్యార్థులు



కేడీసీలో సదస్సులో మాట్లాడుతున్న అనితారెడ్డి



ఖిలా వరంగల్: మాట్లాడుతున్న శ్రీనివాస్

కేయూ క్యాంపస్: వినియోగదారులు వివిధ రకాల వస్తువులు కొనుగోలు చేసేటప్పుడు సంబంధిత రశీదును కూడా తీసుకోవాలని, ప్రతీఒక్కరు వినియోగదారుల హక్కులపై అవగాహన కలిగి ఉండాలని జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ రాష్ట్ర వైస్ చైర్మన్ డాక్టర్ అనితారెడ్డి సూచించారు. ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని హనుమకొండలోని యూనివర్సిటీ మహిళా పీజీ కళాశాలలో జాతీయ సేవాపథకం (ఎన్‌ఎస్‌ఎస్) ఆధ్వర్యంలో బుధవారం సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వినియోగదారులు మోసానికి గురైనప్పుడు వినియోగదారుల ఫోరంలో ఫిర్యాదు చేయాలని చెప్పారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బీఎస్ఎల్.సౌజన్య, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కవిత తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన వస్తు సేవలను పొందటం హక్కు

విద్యారణ్యపురి: నాణ్యమైన వస్తుసేవలను పొందటం వినియోగదారుల హక్కు అని వినియోగదారుల హక్కుల మండలి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు డాక్టర్ అనితారెడ్డి అన్నారు. ప్రపంచ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని హనుమకొండలోని కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వినియోగదారుల సంక్షేమ మండలి, వాణిజ్య శాస్త్ర విభాగం సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె పాల్గొని విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. సదస్సులో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజారెడ్డి, వినియోగదారుల సంక్షేమ మండలి వరంగల్ జిల్లా చైర్మన్ సాంబమూర్తి, ప్రధాన కార్యదర్శి రామ్‌రెడ్డి, వాణిజ్యశాస్త్ర విభాగం అధిపతి డాక్టర్ వినోద్‌రావు, వినియోగదారుల సంక్షేమ మండలి బాధ్యులు సుజాత, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మోసాలపై వినియోగదారులు ప్రశ్నించాలి

ఖిలా వరంగల్: మార్కెట్లో కల్తీలు, తూకాల్లో మోసాలపై వినియోగదారులు తక్షణమే వ్యాపారులను నిలదీసి ప్రశ్నించినప్పుడే మోసాలు తగ్గుముఖం పడుతాయని రంగశాయి పేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ అన్నారు. ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా వరంగల్ శంభునిపేటలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కామర్స్ విభాగం అధ్యాపకుల ఆధ్వర్యంలో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తామంతా నిద్రలేచిన మొదలు పడుకునే వరకు వినియోగించే అనేక వస్తువుల్లో కల్తీ, మోసం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. మోసాలపై రాష్ట్ర, జిల్లా స్థాయి వినియోగదారుల ఫోరంలో ఫిర్యాదు చేస్తే న్యాయం జరుగుతుందని వివరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు సోమయ్య, రహీమొద్దీన్, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు ఆటో డ్రైవర్లఆత్మీయ సమ్మేళనం

హన్మకొండ: త్రినగరి ఆటో డ్రైవర్ల సమ్మేళనాన్ని ఈనెల 16న నిర్వహించనున్నట్లు కార్యక్రమ కన్వీనర్ ఎన్.రవీందర్ రెడ్డి, కల్పలత సూపర్ బజార్ చైర్మన్ వర్ధమాన్ జనార్దన్ తెలిపారు. హనుమకొండలోని అంబేడ్కర్ భవన్‌లో గురువారం ఉదయం 10 గంటలకు సమావేశం ప్రారంభమవుతుందని వారు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆటో డ్రైవర్లకు ఆర్థికాభివృద్ధికి అవసరమైన సలహాలు, సూచనలు, ప్రమాద రహిత ప్రయాణం, ట్రాఫిక్ రూల్స్‌పై అధికారులు అవగాహనక కల్పిస్తారని పేర్కొన్నారు. ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్, అతిథులుగా వరంగల్ పోలీసు కమిషనర్ రంగనాథ్, వరంగల్ డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, కలెక్టర్లు సిక్తా పట్నాయక్, ప్రావీణ్య, డీసీపీ కె.పుష్ప, డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమిషనర్ పురుషోత్తం, ఆర్టీసీ ఆర్ఎం శ్రీలత పాల్గొంటారని తెలిపారు.